సాక్షి చిత్తూరు

మంగళవారం । 12 । మార్చి । 2024




మహిళా సాధికారతకు ప్రాధాన్యం

మహిళల సాధికారతకు ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. - 8లో



పార్టీలకు అతీతంగా జగనన్న పాలన

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా పాలన అందిస్తున్నట్లు మంత్రి రోజా తెలిపారు. - 8లో



	ఇఫ్తార్ మంగళవారం(సా)	సహర్ బుధవారం (ఉ)
చిత్తూరు	6.28	5.02
పుంగనూరు	6.30	5.05

న్యూస్‌రీల్

'గ్లకోమా'తో అప్రమత్తం



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి

చిత్తూరు రూరల్: కంటికి సంబంధించిన గ్లకోమా వ్యాధిపై ప్రజలను అప్రమత్తం చేయాలని డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి ఆదేశించారు. సోమవారం చిత్తూరులోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో గ్లకోమా వారోత్సవాలు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 16వ తేదీవరకు వారోత్సవాలు కొనసాగుతాయన్నారు. ఒత్తిడి పెరిగి నరాలు చచ్చుబడితే గ్లకోమా వ్యాపిస్తుందని తెలిపారు. దీంతో చూపు కోల్పోతారన్నారు. గ్లకోమా లక్షణాలు కనిపిస్తే వెంటనే కంటి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కంటి వెలుగు కో–ఆర్డినేటర్ అఫ్రితా, ఆర్‌ఎంఓ సంధ్య పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో పంటల ధ్వంసం



ఏనుగులు తొక్కేసిన వరి పైరు

పెద్దపంజాణి: మండలంలోని తిప్పిరెడ్డిపల్లెలో రైతులు సాగు చేస్తున్న పంటలను ఆదివారం రాత్రి ఏనుగులు ధ్వంసం చేశాయి. వరి, టమాట, కొబ్బరి, చింత పంటలు నాశమమైనట్లు బాధిత రైతులు ఆనంద రెడ్డి, సుధాకర్ తెలిపారు. సుమారు రూ.50వేల పంట నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. అటవీశాఖ అధికారులు స్పందించి ఏనుగులను కట్టడి చేయాలని కోరుతున్నారు.


వరసిద్ధుని సేవలో మాజీ న్యాయమూర్తి



జస్టిస్ ఆనంద్‌రెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న ఏఈఓ

కాణిపాకం: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని లోకాయుక్తా (ఫార్మర్) మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆనంద్ రెడ్డి సేవించుకున్నారు. సోమవారం సాయంత్రం విచ్చేసిన ఆయనకు ఆలయం వద్ద ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

మసీదుల్లో పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న గఫార్‌ఖాన్

చిత్తూరు కలెక్టరేట్ : రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల్లో ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు గఫార్‌ఖాన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ రంజాన్ మాసం ప్రారంభమవుతుందని చెప్పారు. రాత్రి 11.30 గంటలు, ఉదయం 3.30 గంటల ప్రాంతంలో టీ స్టాల్స్, హోటళ్లు ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరామన్నారు. రంజాన్ మాసం ముగిసే వరకు సెహరి, ఇఫ్తియార్ పర్యవేక్షణ కమిటీ సభ్యులు పక్కాగా విధులు నిర్వర్తించాలని కోరారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు జార్జ్‌కుమార్. గంగాధర నెల్లూరుకు చెందిన ఇతడికి సెకండ్ వేవ్‌లో కోవిడ్ సోకింది. జ్వరం, జలుబు, దగ్గుతో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులొచ్చాయి. దీంతో వెంటనే తిరుపతిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోవిడ్ కేంద్రంలో చేరాడు. అక్కడి వైద్యులు సకాలంలో ఆక్సిజన్ అందించి మెరుగైన చికిత్స చేసి ఊపిరి పోశారు. మొత్తం 14రోజుల పాటు వైద్యసేవలందించారు. దీంతో జార్జ్ కుమార్ త్వరగా కోలుకున్నాడు. ఈ క్రమంలో అతడి కోసం ప్రభుత్వం సుమారు రూ. 60వేలు వెచ్చించింది. కరోనా మహమ్మారి నుంచి బతికి బయట పడ్డానంటే అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కారణమని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని జార్జ్ తెలియజేస్తున్నాడు.



ఈమె పేరు ఆదెమ్మ, ఎస్ఆర్‌పురం మండలం పెద్ద తయ్యూరు. ఆమె సెంకడ్ వేవ్‌లో కరోనా బారిన పడింది. చిత్తూరు నగరానికి పనికెళ్లే క్రమంలో కోవిడ్ సోకింది. లక్షణాలు కనిపిస్తే..ఇంటి వద్దకే వచ్చి వైద్య సిబ్బంది పరీక్షించారు. పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో స్థానిక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కోవిడ్ సెంటర్‌కు తరలించారు. 14 రోజుల పాటు అత్యుత్తమ చికిత్స అందించారు. వైద్యుల సలహాలను క్రమం తప్పకుండా పాటించడంతో ఆదెమ్మ త్వరగానే కోవిడ్ నుంచి కోలుకుంది. అక్కడ ఉన్నన్ని రోజులూ మంచి వసతితో పాటు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించారని ఆమె సంతోషంగా తెలిపింది. డిశ్చార్జ్ సమయంలో డబ్బులు కూడా ఇచ్చారని, ఆపద సమయంలో ఇంతలా చేసిన జగనన్నను ఎప్పటికీ మర్చిపోలేమని వెల్లడించింది.



కోవిడ్ బాధితులకు ఆర్థికసాయం అందిస్తున్న అధికారులు (ఫైల్)



కోవిడ్ రికవరీ పత్రం అందిస్తున్న వైద్యాధికారి (ఫైల్)



ఆపత్కాలంలో అండగా..

- కోవిడ్ కష్టాలను జయించిన ప్రభుత్వం
- అహర్నిశలు ప్రజలకు అండగా నిలిచిన వైనం
- మహమ్మారి కట్టడికి పకడ్బందీ చర్యలు
- నిరంతరం ఫీవర్ సర్వేలు
- కట్టుదిట్టంగా లాక్‌డౌన్.. హోమ్ ఐసోలేషన్
- ఎప్పటికప్పుడు పాజిటివ్ కేసుల గుర్తింపు
- బాధితులకు బాధ్యతాయుతంగా చికిత్స
- కరోనా సమయంలో కనిపించని ప్రతిపక్షాలు

చిత్తూరు రూరల్ : కోవిడ్ మహమ్మారి సుమారు రెండేళ్లపాటు జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. వైరస్ దెబ్బకు జనం భీతిల్లిపోయారు. ఇంటి గడపలు మూసుకుపోయాయి. రద్దీగా కనిపించే ప్రాంతాలు నిశ్శబ్దంగా మారాయి. కరోనా కేసులు అధికంగా నమోదు కావడంతోప్రభుత్వం వైరస్‌పై యుద్ధం ప్రకటించింది. లాక్‌డౌన్‌ను అమలు చేసి అధికారులను సమాయత్తం చేసింది. సర్వే పేరుతో కరోనా కేసులను జల్లెడ పట్టింది. బాధితులకు ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించి కోలుకునేలా చేసింది. ఆ సమయంలో కోవిడ్ కట్టడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యలు, సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి.

కట్టడికి చర్యలు ఇలా ..

కరోనా వైరస్ తొలుత 2020 మార్చిలో బయటపడింది. వెంటనే ప్రభుత్వం మొత్తం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. లాక్‌డౌన్ ప్రకటించి ప్రజలను ఇంటికే పరిమితం చేసింది. ముఖ్యంగా కర్ణాటక, తమిళనాడు విదేశాల నుంచి వచ్చిన వ్యక్తులకు ఎక్కడికక్కడ కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయించింది. పాజిటివ్ నమోదైతే వెంటనే రెడ్‌జోన్ ప్రకటించి..వారి కుటుంబీకులకు అండగా నిలబడింది. బాధితులు హోమ్ ఐసోలేషన్ ఉండడంతోపాటు కోవిడ్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టింది. వైరస్ తీవ్రత అధికంగా ఉన్నవారిని ఆస్పత్రులు, క్వారంటైమ్, కోవిడ్ సెంటర్లకు తరలించింది. మొదటి వేవ్‌లో కరోనా పెద్దగా ప్రభావం చూపకపోయినా, సెంకడ్ వేవ్‌లో విజృంభించింది.. దీంతో ప్రభుత్వం వైద్య సేవలను మరింత విస్తృతం చేసింది. అవసరాలకు అనుగుణంగా ఆక్సిజన్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసింది. ఆక్సిజన్ సిలిండర్ల కొరత లేకుండా కాన్సన్‌ట్రేటర్లను సమకూర్చింది. కోవిడ్ బాధితుల తరలింపు నిమిత్తం 108 వాహనాలను కేటాయించింది. విడతల వారీగా కరోనా సర్వేను విధిగా చేపట్టింది. ఫలితంగా జిల్లాలో కరోనా కట్టడి సులభతరమైంది. కోవిడ్‌లో విధులకు రోగుల సంఖ్య మేరకు అదనపు వైద్య సిబ్బందిని నియమించింది. అలాగే రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. వెయ్యి చొప్పున్న ఆర్థికసాయం అందించింది. 15 రోజులకు ఒకసారి రేషన్ బియ్యం ఉచితంగా పంపిణీ చేసింది.

యుద్ధ ప్రాతిపదికన వ్యాక్సిన్

కరోనా కట్టడికి ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక వ్యాక్సినేషన్ ప్రారంభించింది. తొలుత ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు మాత్రమే వ్యాక్సిన్ ఇచ్చింది. ఈ సమయంలో వ్యాక్సిన్ వేసుకునేందుకు ప్రజలు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ప్రజలు కోవిడ్ వ్యాక్సిన్ వేసుకునేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలో కోవిషీల్డ్, కోవాగ్జిన్ వ్యాక్సిన్లకు డిమాండ్ అమాంతం పెరిగింది. అందరికీ వ్యాక్సిన్ వేయించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంది. ఇంటింటికీ వెళ్లి కోవిడ్ వ్యాక్సినేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ విపత్తులో ప్రతిపక్ష పార్టీ నాయకులు తమ ఇళ్లలోనే తలదాచుకున్నారు.

ఉమ్మడి జిల్లా సమాచారం

మొత్తం కోవిడ్ సెంటర్లు **36**

ల్యాబ్‌లు **19**

నిత్యం చేపట్టిన పరీక్షలు సుమారు **12** వేలు


మొత్తం చేసిన పరీక్షలు **35,67,999**

నమోదైన పాజిటివ్ కేసులు **2,77,785**

మొత్తం వేసిన వ్యాక్సిన్ డోస్‌లు **95,50,923**

కోవిడ్ సెంటర్ల నిర్వహణకు వెచ్చించిన మొత్తం రూ.**53.8** కోట్లు

వైద్య సిబ్బందికి ఖర్చు చేసిన మొత్తం సుమారు రూ.**20** కోట్లు



కోవిడ్ సెంటర్‌లో అందించిన మెనూ

ఉదయం : రాగి జావ, కషాయం, పాలు, ఉడికించిన గుడ్లు (2 లేదా3), పండ్లు

మధ్యాహ్నం : కూరగాయలు, అన్నం, పప్పు, రసం, పెరుగు, దయాబెటిస్ రోగులకు రాగి ముద్ద

సాయంత్రం : బజ్జీలు, బోండాలు, ఉడికించిన పప్పు దినుసులు

రాత్రి : చపాతీ, అన్నం

అలాగే నిత్యం డ్రైఫ్రూట్స్

జనం రుణపడి ఉండాలి



తీవ్రమైన జ్వరం, జలుబు, దగ్గు, గొంతు పట్టేసింది. ఏదీ మింగలేకపోయా. చివరకు ఊపిరి ఆడకపోతే బిత్తర పోయా. వెంటనే చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి టెస్ట్ చేయించుకున్నా. రెండో రోజు సాయంత్రం పాజిటివ్ ఉందని ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. అప్పటికే ఇంటికి దూరమై.. ప్రభుత్వం ఇచ్చిన మందులు, మాత్రలు తింటూ మామిడితోటలోని ఓ గదిలో మూడు రోజులు పాటు ఉండిపోయా. దగ్గు, జ్వరం, జలుబు తగ్గింది. కానీ ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందిగా ఉందని డాక్టర్ల సలహాలు తీసుకుని తిరుపతిలో కోవిడ్ కేంద్రానికి వెళ్లిపోయా. అక్కడ ఆక్సిజన్ అందించి...వారం రోజుల పాటు పరీక్షించారు. రికవరీ కావడంతో మరో మారు పరీక్షలు చేసి ఇంటికి పంపారు. అప్పటి వరకు ఉచితంగానే విలువైన మందులు, నాణ్యమైన ఆహారం అందించారు. అదే అప్పట్లో ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లుంటే నాకు రూ.3లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అయ్యి ఉండేది. అలాంటి వైద్యాన్ని ప్రభుత్వం నాకు ఉచితంగా అందించింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోవిడ్ బాధితులను ఆదుకోవడంలో ముందుండి పనిచేశారు. అందుకే చాలా మంది బతికి బయటపడ్డారు. పెద్ద విపత్తు నుంచి మనల్ని రక్షించారు. మనస్సాక్షి ఉన్నవాళ్లు కరోనా సమయంలో జగనన్న చేసిన సేవను మర్చిపోరు. ఆయనకు జనం జీవితాంతం రుణపడి ఉండాలి.

– మదన్‌మోహన్‌నాయుడు, వరదరాజులపల్లె, చిత్తూరు

జగనన్నే శ్రీరామరక్ష



మా కుటుంబంలో ఇద్దరికి ఫస్ట్‌వేవ్‌లో కరోనా వచ్చింది. తొలుత మా అబ్బాయికి వస్తే..కుటుంబంలోని అందరికి కరోనా పరీక్ష చేయించాలని అధికారులు వెంటనే ఇంటికాడికి వచ్చారు. 108 ద్వారా మమల్ని చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ కోవిడ్ పరీక్షలు చేసి రెండు రోజుల తర్వాత నాకు మాత్రం పాజిటివ్ వచ్చిందని చెప్పారు. భయపడి పోయా. మా వాళ్లను మాత్రం ఆస్పత్రి నుంచి ఇంటికి పంపారు. నేను 14రోజులపాటు చిత్తూరు ఆస్పత్రిలోనే ఉన్నా. మా కుటుంబీకులు కూడా 15 రోజుల వరకు ఇంటి నుంచి బయటకు రాలేదు. ఆ తర్వాత కూడా మాకు పరీక్షలు చేశారు. కోవిడ్ నెగటివ్ వచ్చిన తర్వాత బయటకొచ్చాం. ఆస్పత్రిలో ఉన్నంత కాలం మమల్ని బాగా చూసుకున్నారు. నాకు భయంగా ఉందని చెబితే.. డాక్టర్లు ధైర్యం చెప్పారు. మందులు, మాత్రలు టైమ్‌కు వేసుకోవాలని చెప్పేవాళ్లు. భోజనం విషయానికొస్తే..మంచి పౌష్టిక విలువలు ఉన్నవి వడ్డించారు. ఆస్పత్రిలో మంచిగా వైద్యం చేయడం వల్లే ఈరోజు బాగున్నా. ముఖ్యమంత్రి జగనన్నే మా కుటుంబానికి శ్రీరామరక్షగా నిలిచారు. మరో ప్రాణం పోసిన ఆయనను ఎప్పుడూ మరిచిపోం.

– చిన్నపొన్ను, నల్లవెంకటయ్యగారిపల్లె, చిత్తూరు మండలం

అలాంటి సీఎం దొరకడం అదృష్టం



రెండు రోజులుగా తీవ్రమైన దగ్గు, జలుబు, ఒళ్లంతా నొప్పులు, జ్వరం ఓ పక్క పీడిస్తున్నాయి. ఇక ఔటే లేదని ఓ ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లా. అక్కడికి వెళితే కరోనానే అని పరీక్షలే చేయకుండా చెప్పేశారు. వారిచ్చిన మందులు వాడినా ఆరోగ్యం కుదుటపడలేదు. అందులోనూ సెకండ్ వేవ్..భయం పట్టుకుంది. ఊర్లోకి వచ్చే ఏఎన్ఎంకు ఫోన్ చేసి..నాకున్న లక్షణాలు చెప్పా. గంటలో ఇంటి దగ్గరికి వచ్చి శ్యాంపిల్స్ తీసుకున్నారు. మూడో రోజు రాత్రి నా సెల్‌ఫోన్‌కు పాజిటివ్ అని మెసేజ్ వచ్చింది. మరుసటి రోజు ఉదయాన్నే ఏఎన్ఎం, ఆశా వర్కర్, మహిళా పోలీసు వచ్చి మందులు ఇచ్చి వెళ్లారు. ఇంట్లోనే ఉండి ఆ మందులను మూడు పూటలా వాడమన్నారు. అవి టైమ్‌కు వేసుకుంటున్నావా అని ఫోన్ చేసే వాళ్లు... నేరుగా ఇంటి దగ్గరకు వచ్చి వెళ్లేవాళ్లు. ఎలాంటి తిండి తినాలో చెప్పేవాళ్లు. ఇంట్లో వాళ్లకు దూరంగా ఉండమని పదేపదే చెప్పేవాళ్లు. అలా 20రోజులుగా చాలా అవస్థలు పడ్డాను. చివరకు ప్రభుత్వం ఇచ్చిన మందులు, మాత్రలే పనిచేశాయి. కోవిడ్ నరకం నుంచి త్వరగా కోలుకున్నా. ఇంట్లో వాళ్లు భయపడి పోయారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆపదలో ఆపద్బాంధవుడిలా నిలిచారు. అలాంటి సీఎం దొరకడం మన అదృష్టం.

– రాకేష్, గువ్వకల్లు, చిత్తూరు మండలం

ఆయుష్షు పోశారు



కరోనా సమయంలో ఊరంతా అల్లాడిపోయింది. పాజిటివ్ కేసుల సంఖ్య పెరిగాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా గడగడలాడిపోయారు. దేవుడుపై భారం వేసి ఇంట్లోనే ఉండిపోయాం. అధికారులు, డాక్టర్లు, ఏఎన్ఎంలు మా ఊర్లో ఉన్నవాళ్లందరికీ పరీక్షలు చేశారు. పాజిటివ్ వచ్చిన వాళ్లను ఇంట్లోనే ఉంచి మందులు, మాత్రలు ఇచ్చారు. 14 రోజులు బయటకు రాకుండా చూశారు. మా ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. మమల్ని కాపాడారు. మాకు తమిళనాడు 7 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ కరోనా ఎలా సేవలు ఎలా అందాయో..కళ్లారా చూశాం. వైద్యం అందక అక్కడి జనం కరోనాతో పిట్టల్లా రాలిపోయారు. తినే తిండికి కూడా అల్లాడిపోయారు. మన రాష్ట్రంలో అలాంటి కష్టం రాకుండా..జగనన్న వైద్యులను ఇంటి వద్దకే పంపించారు. సిబ్బందిని కాపలా పెట్టారు. మాకు ఆయుష్షు పోశారు.

– సుధాకర్, జంబుగోళంపల్లె, చిత్తూరు మండలం

జీవితాంతం మర్చిపోను



కరోనా పెద్ద విపత్తు. ఆ వేళ ఆదుకోవడంలో ప్రభుత్వం విజయం సాధించింది. దేశంలో ఎక్కడా చేయనంతగా మనరాష్ట్రంలో కరోనా కట్టడికి చర్యలు చేపట్టింది. సేవలు అందించింది. మాలాంటి వాళ్లకు మరో ప్రాణం పోసింది. నా పరిస్థితి ఆందోళన కరంగా మారితే వెంటనే ఆస్పత్రికి వెళ్లా. బతుకుతానో..లేదో తెలియదు. భయం గుప్పెట్లో ఆస్పత్రి మెట్లు ఎక్కినా, అక్కడ కోవిడ్ జాగ్రత్తలు తెలిజేస్తూ అంటించి పోస్టర్లు, ముఖ్యమంత్రి ఫొటో ముద్రించిన వైద్య సేవలకు సంబంధించిన పోస్టర్‌ను చూసి భరోసా కలిగింది. అక్కడి డాక్టర్లు నా బాగోగులను చూసుకున్నారు. బతికించారు. ఆరోజు ఆస్పత్రి నుంచి నేను ప్రాణంతో బయటకు వచ్చానంటే అందుకు ప్రధాన కారణం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నిర్భయంగా చెబుతా. ప్రభుత్వ సేవను జీవితంలో మర్చిపోను. ఆయనకు ఏం ఇచ్చి రుణం తీర్చుకోవాలి. కచ్చితంగా ఎప్పటికి జగనన్న వెంటే ఉంటా.

– సత్తార్ సాహెబ్, చిగరపల్లి, ఐరాల మండలం

జగనన్న పెట్టిన ప్రాణభిక్ష



కరోనా వచ్చిందని ఊర్లను శుభ్రం చేశారు. బ్లీచింగ్ స్ప్రే చేయించారు. ఇంటింటికి రూ. వెయ్యి ఇచ్చారు. నెలకు రెండు సార్లు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. పాజిటివ్ వస్తే అధికాలంతా మా ఊరి ముందు నిలబడ్డారు. వచ్చిన వ్యక్తికి పరీక్ష చేయడం నుంచి బాగోగులను చూసుకున్నారు. ఇంటికి సరుకులు కావాల, వారు బయట రాకుండా ప్రభుత్వ అధికారులే కొనిచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కూరగాయలను ఇంటింటికీ పంచిపెట్టారు. ఇలా ప్రతివిషయంలో జగనన్న మాకు అండగా నిలబడ్డారు. ఈ విధంగా ఎక్కడా లేదు. మా పక్కనే ఉన్న తమిళనాడులో కోవిడ్ బాధితులను ఎవరూ పట్టించుకోలేదు. వైద్యం సంగతి దేవుడెరుగు, తినే తిండికి కూడా వాళ్లు చాలా కష్టపడ్డారు. మన రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఢోకా లేకుండా చూసుకున్నారంటే..అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దయ. ఈరోజు ఇలా రోడ్డు మీద తిరుగుతున్నామంటే ..ఆయన పెట్టిన ప్రాణ భిక్ష.

– జానకి, చిత్తూరు

భయానక రోజులవి



కరోనా.. ఈ పేరు వింటేనే ఇప్పటికీ భయం వేస్తుంది. కుటుంబాలను విచ్ఛిన్నం చేసిన మహమ్మారితో. కళ్ల ఎదుటే ఎంతో మంది మృత్యువాత పడ్డారు. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చూపిన మానవత్వాన్ని, పనితీరును ఈ సమాజం ఎప్పటికీ మరచిపోదు. కోవిడ్ సోకి విపత్కర పరిస్థితుల్లో ఉన్న నాకు జగనన్న ప్రభుత్వం భరోసా నిచ్చింది. కోవిడ్ టెస్ట్ చేయడంతో పాజిటివ్ వచ్చింది. ఇక అక్కడి నుంచి 108లో తిరుపతిలోని శ్రీనివాసం క్వారంటైన్ సెంటర్‌కు తరలించారు. 14 రోజుల పాటు మూడు పూటలా పౌష్టికాహారం, సకాలంలో మందులు ఇచ్చి అతిథిలా చూసుకున్నారు. రోజుకు రెండు సార్లు వైద్యులు పరీక్షించేవారు. కోవిడ్ జయించానంటే అందుకు కారణం క్వారంటైన్ సెంటర్‌లో తీసుకున్న జాగ్రత్తలు, ఏర్పాట్లే.

– కల్యాణ్ కుమార్, పాకాల మండలం

రుణం తీర్చుకోలేం



కోవిడ్ తాండవించే రోజుల్లో మా ఇంట్లో అందరికి జ్వరం వచ్చింది. కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేసుకోగా అందరికీ పాజిటివ్ వచ్చింది. సమాచారం అందుకున్న వైద్య సిబ్బంది మమ్మల్ని తిరుచానూరులోని శ్రీపద్మావతి నిలయం కోవిడ్ సెంటర్‌కు తరలించారు. వారం రోజుల పాటు అక్కడ వైద్యం అందించారు. మూడు పూటలా అల్పాహారం, స్నాక్స్, ఇతర పౌష్టికాహారం అందించారు. జగనన్న ఆరోగ్య కిట్‌లను ఇచ్చారు. అక్కడ ఏర్పాట్లు, వైద్యుల సేవలే మమ్మల్ని రక్షించాయి. ఆపై ఇంటికి వచ్చాక ఏఎన్ఎంలు, వలంటీర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. భయానక పరిస్థితుల్లో ఉన్న మమ్మల్ని జగనన్న ప్రభుత్వం కాపాడింది. కష్టకాలంలో మాకు అండగా నిలిచింది. జగనన్న రుణం తీర్చుకోలేం.

– కదిరి గంగాదేవి, తిరుపతి

అతివల ఆర్థికాభివృద్ధికి 'చేయూత'

గుడిపాల : అతివల ఆర్థికాభివృద్ధికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ చేయూత పథకం అమలు చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి తెలిపారు. సోమవారం గుడిపాలలో నిర్వహించిన చేయూత చెక్కుల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ముందుగా 2,532 మంది మహిళలకు రూ.4,74,75,000ల మెగా చెక్ అందించారు. విజయానందరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగనన్న సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఎన్ని పార్టీలు జత కట్టినా జగనన్న సింగిల్‌గానే వస్తారని, విజయబావుటా ఎగురవేస్తారని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని కొనియాడారు. మీకు మేలు చేకూరి ఉంటేనే వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని సూచించారు. సిద్ధం సభలకు వచ్చిన స్థాయిలో జనం తరలిరావడం సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మొగిలిరెడ్డి, గోపి, యోవాన్, డానియల్, రవి, గోళ్ల హరిప్రసాద్, సర్పంచులు మధుసూదన్‌రెడ్డి, రజనీకాంత్, మధుసూదన్‌రాయల్, రవియాదవ్, చిట్టిబాబు, రమేష్, గుణవతి, జయకోడి, ప్రసాద్,మోహన్, నవీన్, స్థానిక నేతలు కారిమేఘన్, ఈశ్వర్‌రెడ్డి, శిలంబరసన్, సాయికృష్ణ, వెంకటేష్‌రెడ్డి, సాల్‌మాన్, ప్రకాష్, రాజా, సంపత్, కృష్ణన్, రఘు, సురేష్ పాల్గొన్నారు.





ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న విజయానందరెడ్డి, ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న విజయానందరెడ్డి

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

చిత్తూరు కార్పొరేషన్: ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న వేతన బకాయిలను చెల్లించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డికి చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఫ్యాక్టరీ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. 2014- 22 వరకు రూ.32 కోట్ల వేతన బకాలయినలు ప్రభుత్వం చెల్లించిందని వెంకటప్రసాద్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి మాట్లాడుతూ షుగస్ ఫ్యాక్టరీ స్థానంలో ఫుడ్‌ప్రాసెస్ యూనిట్ నెలకొల్పేందుకు ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. అందులో ఉద్యోగుల పిల్లలకు జాబ్‌లు ఇచ్చేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, కార్పొరేటర్లు సునీత, సహదేవన్, నాయకులు శివ, తిరుకుమారన్, నళిని, రాజారత్నంరెడ్డి, యూనియన్ నాయకులు కేశవరెడ్డి, దేవా, విశ్వనాథరెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోలీసు స్పందనకు 30 వినతులు



సమస్యలు వింటున్న ఏఎస్పీ ఆరీఫుల్లా

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై 30 వినతులు అందాయి. ఏఎస్పీ ఆరీఫుల్లా, దిశా డీఎస్పీ సుధాకర్‌రెడ్డి అర్జీలు స్వీకరించారు. క్షేత్రస్థాయిలో పిటిషన్లను విచారించి, నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లో ఎన్నికల పర్యవేక్షణ సెల్



చిత్తూరు కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల నిమిత్తం ముందస్తుగా కలెక్టరేట్‌లో పర్యవేక్షణ సెల్ ఏర్పాటు చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే పలు విభాగాల అధికారులతో సమావేశాలు, కసరత్తు పనులను ఆ కేంద్రం నుంచి పర్యవేక్షిస్తున్నారు.

మహిళా సాధికారతకు ప్రాధాన్యం



లబ్ధిదారులకు మెగా చెక్ అందిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, కృపాలక్ష్మి

పాలసముద్రం : మహిళల సాధికారతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యమిస్తున్నారని డిప్యూటీ సీఎం కె నారాయణస్వామి, వైఎస్సార్‌సీపీ జీడీ నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి తెలిపారు. సోమవారం పాలసముద్రం ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన వైఎస్సార్ చేయూత చెక్కులు పంపిణీలో వారు పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు మహిళల రుణాలు మాఫీ చేస్తామని, నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని 650 మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బాబు హయాంలో ఇబ్బందులు పడిన ప్రజలు, జగనన్న పాలనలో సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో 40 ఏళ్ల అనుభవం అంటూ గొప్పలు చెప్పుకునే చంద్రబాబుకు సొంతంగా పోటీ చేసి గెలిచే సత్తా లేదన్నా రు. గతంలో మోదీని పరిపాలనపై విరుచుకుపడి ఇప్పుడు బీజేపీతో పొత్తు కోసం వెంపర్లాడారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో మొత్తం 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలను వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు. కృపాలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, పార్టీ మండల కన్వీనర్ తులసి యాదవ్, ఆర్‌బీకే చైర్మన్ పోలయ్య, సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, అయ్యప్ప, గాలి మహేష్ బాబు, నరసింహరాజు, లిల్లీ, అనురేఖ, సీభ, ఎంపీటీసీ సభ్యుడు గోవిందరాజ్, లిఖిత, నాయకులు సుబ్రమణ్యరెడ్డి, చంద్రశేఖర్‌రాజు, షణ్ముగరెడ్డి, నరసింహరెడ్డి, రవిరెడ్డి, అరుల్, వరదరాజ్, వేణు, సుందరరాజు, ధనంజయ, సుమన్, ప్రకాష్, వెంకటేష్, గోపాల్, నరసింహ నాయుడు, నరసింహన్, బాబు, మనోహర్ పాల్గొన్నారు.

కార్వేటినగరం : మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ లత, సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎంమాట్లాడుతూ మహిళల ముఖాల్లో చిరునవ్వులే జగనన్నకు ఆశీర్వాదమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళా లోకం ఒక్కటై వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కృపాలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆశీస్సులతో తండ్రి బాటలో నడుస్తూ ప్రజా సేవ చేస్తానని వెల్లడించారు. అనంతరం రూ.5 కోట్ల 2లక్షల 50 వేల మెగా చెక్‌ను మహిళలకు అందించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, జిల్లా కార్యదర్శి గోపీనాథ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, మాజీ చైర్మన్ కృష్ణయాదవ్, విశ్వనాథరెడ్డి, ఎంపీడీఓ సుధాకర్‌నాయుడు, ఏపీఎం విజయకుమార్ పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా జగనన్న పాలన



ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి రోజా

పుత్తూరు: దేశ చరిత్రలోనే కుల, మత, పార్టీలకు అతీతంగా జనరంజక పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మంత్రి ఆర్‌కే రోజా కొనియాడారు. సోమవారం వడమాలపేట మండలంలో తుడా నిధులు రూ.15.50 లక్షలు, ఉపాధి హామీ పథకం కింద రూ.31.60 లక్షలతో కుప్పం బాదూరు నుంచి కామాలవారి కండ్రిగ వరకు నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ వఅప్పలాయగుంట సచివాలయ పరిధిలో డీబీటీ కింద రూ.13 కోట్ల 92 లక్షల 33 వేల 496, నాన్ డీబీటీ కింద రూ.3 కోట్ల 29 లక్షల 28 వేల 631, ఇతర అభివృద్ధి పనుల కింద రూ.3 కోట్ల 99 వేల 500, మొత్తం రూ.20 కోట్ల 52 లక్షల 61 వేల 500 ఖర్చు చేసినట్లు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగనన్న పేద ప్రజల పక్షాన బరిలో దిగుతుండగా, చంద్రబాబు అండ్ కో పెత్తందార్ల పక్షాన బరిలో దిగుతున్నారని తెలిపారు. ఇదే బ్యాచ్ 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజలను మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో జగనన్న చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిగా చేసుకోవల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం బుట్టిరెడ్డికండ్రిగ గ్రామంలో ఆర్‌ఓ ప్లాంటును మంత్రి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న పాలనలో పల్లెల రూపు రేఖలు మారాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మునేంద్ర, కృష్ణయ్య, సుబ్బారావునాయుడు, సదాశివయ్య, ధర్మయ్య, ఆనందయ్య, సోమశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పరంధామరెడ్డి, కిరణ్‌యాదవ్, యాదోంద్రరెడ్డి, సుధీర్‌రెడ్డి, శేషాద్రిరెడ్డి, నందయ్య, చైతన్య, శేఖర్, చిన్నప్ప, మునిబాబు, వెంకటసుబ్బయ్య, రమేష్, కమల, రంగనాథం, రమేష్‌రాజు, సురేష్‌రాజు, శివయ్య, లోకేష్, పట్టాభిరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం



మాట్లాడుతున్న సునీల్‌కుమార్

పూతలపట్టు : రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని పార్టీ పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన టీడీపీ ఓటర్లు సైతం వైఎస్సార్‌సీపీకే ఓటేస్తారని తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న నవరత్న పథకాలనే చంద్రబాబు ×బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ॰ పేరుతో కరపత్రాలు పంచుతున్నారని విమర్శించారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా జనం ఎల్లప్పుడూ జగనన్న వెంటనే ఉంటారని వివరించారు. సిద్ధం సభలకు హాజరవుతున్న ప్రజలను చూసి టీడీపీ నేతల వెన్నులో వణుకు మొదలైందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలనే బేధం లేకుండా నామినేటెడ్ పోస్టుల నుంచి సమన్వయ కర్తల వరకు సముచిత సాధనం కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షల అబ్జర్వర్ గా మస్తానయ్య

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించే పది, ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షల అబ్జర్వర్‌గా మస్తానయ్య ను నియమించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సురేష్ ఉత్తర్వులు జారీచేశారు. స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ మేనేజ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌ఐఈఎంఏటీ) రాష్ట్ర డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న మస్తానయ్యను జిల్లా పరీక్షల పరిశీలకులుగా నియమించారు. ఆయన ఈ నెల 18వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించే ఏపీ ఓపెన్ స్కూల్ పరీక్షలను పర్యవేక్షిస్తారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల అబ్జర్వర్‌గా ఆయన వ్యవహరించనున్నారు. తిరుపతి జిల్లా అబ్జర్వర్‌గా నెల్లూరు జిల్లా ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ డా.పి.రమేష్‌ను నియమించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 20 కుటుంబాలు



జంగాలపల్లె టీడీపీ నేతలకు కండువా వేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



ఉల్లికుంట గ్రామంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

గంగవరం: మండలంలో టీడీపీ నుంచి 20 కుటుంబాల ప్రజలు ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. మండలంలోని గండ్రాజుపల్లి-1, 2 గ్రామ సచివాలయాల పరిధిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయన సమక్షంలో జంగాలపల్లి, ఉల్లికుంట గ్రామాల నుంచి టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నూతనంగా వైఎస్సార్ సీపీలో చేరిన వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా టీడీపీలో పని చేశాం కానీ ప్రస్తుతం టీడీపీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలు అసహ్యం పుట్టిస్తున్నాయన్నారు. తమను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించినందుకు ఎమ్మెల్యేకు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో జగనన్న గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారిలో మణి, నాగేంద్ర, క్రిష్ణప్ప, వెంకటరమణ, గంగరాజు, మణి, తిమ్మయ్య, విశ్వనాథ్, రాజప్ప, మణి, నాగిరెడ్డి, పాపిరెడ్డి, ముత్తియార్, సుక్కూర్ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు

వి.కోట: మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం మండలంలోని పాముగానిపల్లె పంచాయతీకి చెందిన టీడీపీ నేతలు ఇనాయతుల్లా, ఆనందప్ప, కృష్ణప్ప, ఖలీల్‌సాహెబ్, హరీష్‌రెడ్డి, శ్రీనివాసులుగౌడ్, రమేష్, బాలాజీ, వారి అనుచరులకు ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్ రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్ఏ గౌస్, వైస్ ఎంపీపీ తమీమ్, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

సృజన.. పరిశీలనకు 'ఇన్‌స్పైర్'



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ దేవరాజులు

గంగవరం : మండలంలోని మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మనక్ 2022-23 వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథులుగా డీఈఓ దేవరాజులు, సమగ్రశిక్ష ఏపీసీ వెంకటరమణారెడ్డి, రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి ప్రొఫెసర్ భాగ్యశ్రీ , స్టేట్ నోడల్ ఆఫీసర్ శారదాదేవి, డీవైఈఓ చంద్రశేఖర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశీలనాశక్తిని వెలికి తీసేందుకు ఇన్‌స్పైర్ మనక్ ఉపయోగపడుతుందన్నారు. వివిధ జిల్లాల నుంచి 306 ప్రాజెక్టులు వచ్చాయని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మహిళలే మహరాణులు



మెగా చెక్ అందిస్తున్న డీఆర్‌డీఏ పీడీ తులసి

చిత్తూరు కలెక్టరేట్ : స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో చెందుతూ మహిళలే మహరాణులుగా అభివృద్ధి చెందుతున్నారని డీఆర్‌డీఏ పీడీ తులసి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో లక్‌పతి దీదీ-వైఎస్సార్ క్రాంతి పథం కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్చువల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం వీక్షించారు. పీడీ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో ప్రతి కుటుంబానికీ ఆర్థిక భరోసా కలుగుతోందన్నారు. లక్‌పతి దీదీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 1,419 స్వయం సహాయక సంఘాలకు రూ.150.41 కోట్లు అందించినట్లు వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు మెగాచెక్కును అందజేశారు. కార్యక్రమంలో డీపీఎం వెంకటేష్, ఏపీఎంలు సూరి, నాగేశ్వరరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు సుకన్య పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీతత్వం అవసరం



విద్యార్థినులతో ప్రిన్సిపల్ రేఖ

చిత్తూరు కలెక్టరేట్ : విద్యార్థులకు పోటీతత్వం అవసరమని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ రేఖ తెలిపారు. ఈ నెల 2వ తేదీన గుంటూరులోని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ నిర్వహించిన డ్రీమ్ వర్క్ ఆర్ట్స్ గ్యాలరీలో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు సోమవారం స్థానిక గురుకుల పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ పాఠశాలలోని 11 మంది విద్యార్థినిలు చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ చాటారని చెప్పారు. బంగారు పతకాలు సాధించిన గంగోత్రి, వరలక్ష్మీ, హేమలత, మధు, హారిక, నాగమ్మ, నాగవల్లి, రజత పతకాలు సాధించిన షారుక, బాను, జాహ్నవి, హేమలత, యోక్షిత, స్వప్న, శిక్షణ ఇచ్చిన చిత్రలేఖనం ఉపాధ్యాయురాలు రేవతిని అభినందించారు.

పాఠశాలల తనిఖీకి ప్రత్యేక సాఫ్ట్‌వేర్

చిత్తూరు కలెక్టరేట్ : విద్యాశాఖ అధికారులు నిర్వహించే పాఠశాలల తనిఖీలకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సురేష్ జారీచేసిన ఉత్తర్వులు డీఈఓ కార్యాలయానికి చేరాయి. ఆర్జేడీ, డీఈఓ, డీవైఈఓ, ఎంఈఓలు పాఠశాలలు తనిఖీ చేసేటప్పుడు అమలు చేయాల్సిన విధి విధానాలను పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్‌ను ఎలా ఉపయోగించాలో సూచించారు.

సమర్థవంతంగా ఎన్నికల విధులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

పలమనేరు : రాబోయే సార్వత్రిక ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. సోమవారం పలమనేరు ఆర్‌డీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. నోటిఫికేషన్ రాగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. ఈ మేరకు ఎక్కడికక్కడ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో అందే ఫిర్యాదులను ఆర్‌ఓ ద్వారా ఎన్నికల అధికారికి పంపించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై నివేదికను త్వరితగతిన అందజేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అధికారులకు సెలవులు మంజూరు చేయకూడదన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో రాజకీయ పార్టీల సమావేశాలకు డీఎస్పీ పర్మిషన్ తప్పనిసరని వెల్లడించారు. నామినేషన్లు వేసినప్పటినుంచి అభ్యర్థుల ఖర్చు వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలను పరిశీలించారు. కార్యక్రమంలో జేసీ శ్రీనివాసులు, ఆర్‌డీఓ మనోజ్‌రెడ్డి, డీఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

నోడల్ అధికారులకు శిక్షణ

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికల నోడల్ అధికారులకు. సోమవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పాటిస్తూ విధులు నిర్వర్తించాలని చెప్పారు. ఎన్నికలు ముగిసేంత వరకు ప్రతి క్షణం నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కోడ్ వచ్చిన తర్వాత నిర్వహించాల్సిన విధులపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం అందజేసిన కొత్త మాడ్యూల్స్ పూర్తిగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో జేసీ శ్రీనివాసులు, డీఆర్‌ఓ పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో..

కుప్పం : ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. సోమవారం కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన రిపోర్ట్‌లను సకాలంలో రిటర్నింగ్ అధికారి ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి పంపాలన్నారు. ప్రచార నిర్వహణలో రాజకీయ పార్టీలు డబ్బు, మద్యం పంపిణీ సమాచారం వచ్చిన వెంటనే స్పందించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ధనుశ్రీ అభినందించారు. 500లకు గాను 494 మార్కులు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేసీ శ్రీనివాసులు కళాశాల ప్రిన్సిపల్ వాసుదేవరెడ్డి, జ్యోతీశ్వరన్, అధ్యాపకులు జగదీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడికి జైలు



మురళి

చిత్తూరు అర్బన్: చోరీ కేసులో మురళి (25) అనే నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ చిత్తూరులోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఉమాదేవి సోమవారం తీర్పునిచ్చారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కృష్ణారెడ్డి కథనం మేరకు.. బంగారుపాళ్యం మండలం ఊటువంకకు చెందిన గిరి అనే వ్యక్తి ఇంట్లో గత ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన చోరీ జరిగింది. 24 గ్రాముల బంగారు ఆభరణాలు రూ.10 వేల నగదు అపహరణకు గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు బం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తమిళనాడులోని పేర్నంబట్టుకు చెందిన మురళిని నిందితుడిగా గుర్తించి అరెస్టు చేశారు. విచారించిన కోర్టు జైలు శిక్షతోపాటు రూ.100 జరిమానా విధించింది.

అడవిలో వ్యక్తి దారుణహత్య

- పోలీసులకు లొంగిపోయిన నిందితుడు



వినయ్ (ఫైల్)

పలమనేరు : పట్టణ సమీపంలోని చెన్నై- బెంగళూరు రోడ్డు వద్ద అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తిని బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేసిన ఘటన సోమవారం వెలుగు చూసింది. దీనిపై కొలమాసనపల్లె ఎస్సీ కాలనీకి చెందిన గౌతమ్(26) అనే యువకుడు తానే హత్య చేశానంటూ పోలీసులకు లొంగిపోయాడు. దీంతో మృతుడు పెద్దపంజాణి మండలం శివాడికి చెందిన వినయ్(30)గా తేలింది. సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు.. మండలంలోని కొలమాసనపల్లెకు చెందిన గౌతమ్ బెంగళూరులో పని చేసేవాడు. ఈ క్రమంలో గడ్దూరుకు చెందిన ప్రియురాలితో కలసి మూడురోజుల క్రితం పట్టణ సమీపంలోని అడవిలోకి వెళ్లాడు. అక్కడ కాపుగాచిన వినయ్ వీరిని బెదిరించి డబ్బు, బంగారం లాక్కునేందుకు యత్నించాడు. వారు ఎదురుతిరగడంతో రాడ్‌తో కొట్టబోయాడు. దీంతో గౌతమ్ అక్కడ ఉన్న బండరాయితో వినయ్‌పై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన వినయ్ అక్కడిక్కడే మృతి చెందాడు. ఆపై ఏమీ తెలియనట్టు తన ప్రియురాలిని గడ్దూరులో వదిలిపెట్టి గౌతమ్ స్వగ్రామానికి వెళ్లిపోయాడు. వినయ్ మృతదేహం వెలుగు చూసిన క్రమంలో గౌతమ్ స్వచ్ఛందంగా పోలీసుల దగ్గరకు వచ్చి అసలు విషయం వెల్లడించాడు..

మృతుడిపై పలు రాష్ట్రాల్లో కేసులు

హత్యకు గురైన వినయ్ సొంత ఊరు శివాడి. కొన్నేళ్లుగా సంచార జీవనం సాగిస్తూ గంజాయి అక్రమరవాణా, చోరీలకు పాల్పడేవాడు. అతడిపై గంగవరంతో పాటు కర్ణాటకలోని పలు స్టేషన్లలో కేసులు నమోదైనట్టు తెలిసింది.